

లాప్తెవ్ · ఒకటి, రెండు, మూడు



తేనె తియ్యగ వున్నదీ, మరి
తేనెటీగలు కుట్టున్నా,
౬. యిష్టమైతే తేనె నీకూ
కష్టములు లెక్కించకూడదు.



గొంతెత్తి పాడంగ గడ్డిలో పురుగులూ
వాయించ సాగింది మిడత ఫిడేలూ
అన్ని దిక్కులనుండి వచ్చే సంగీతం
సరిగమా సనిదపా గమప రిగమాపా.



బయలుదేరెను వనములోకీ
ఒక్క రోజున కప్పలూ
పోగపోగా వాటికీ
కానుపించెను పండ్ల చెట్లూ.




అడవిలో జీవితము అతి హాయిగా వుండు
ఉదయమే మేల్కాంచి మధువు గ్రోలగవచ్చు
పూల పాత్రలలోన పొందుపరచిన తేనె
వంచుకొని గుటగుటా ఆరగించవచ్చు.



గాలి వీచెను పూలు వూగెను,
చప్పు డాయెను సవసవా,
చెవుల పిల్లలు జడుసుకొనెనూ,

పొదల చాటున ముడుచుకొనెనూ,
నిక్కబెట్టిన చెవులతోడా,
బెదరు నిండిన కనులతోడా.



పసుపు పచ్చనీ బాతుపిల్లలూ
పురుగును పట్టగ పొంచుండే,
ముందరి కొండ్లా వాడిమి చూసీ
తొందర మానీ నిలుచుండే.



యీాకలు యింకా రాలేదనుకో
యేమై తేనేం కోడిపుంజునే,
పెద్ద పాము యిది కాదనుకున్నా
పట్టితి నేనే గెలిచితి నేనే!



కానుపించెను కాకిపిల్లకు
పైన యెగిరే హెలికాప్టర్,
యీగ వచ్చి నోట పడునని
యెదురుచూస్తూ నోరు తెరచెను.



తెలివి తక్కువ పక్షి పిల్లలు
కాయకోసం జగడమాడెను,
అంతలోనే మరల రెండూ
పోరుమానీ ఆడుకొనెనూ.



అయ్యో పాపం, జాలరీ!
ఆకలి వేసీ చేపలు పట్టగ
గాలం వేసెను జాలరీ.
అతనికి దొరికిన దేమిటి చివరకు?
చేప కాదు — అది రొయ్య!





అందమైనది పుట్టగొడుగూ
అదియె యిల్లూ, అదియె గొడుగూ.



గుర్రం అంటే నేనేనోయ్
నాలుగు కాళ్ళూ నాకున్నాయ్
అతి వేగంగా దౌడు తీసెదను
ఆకాశంలో పక్షుల వలెనూ.




ఇయ్యివి కూడా గుర్రాలే
కానీ చాలా చిన్నవిలే
అందువల్లనే వాటిని మనమూ
పొట్టి గుర్రములు అంటామూ.





బాతు పిల్లలు రెండు వుండెను
బయలులోనా తిండి దొరికెను
కత్తి గిత్తి లేదు వాటికి
కాని దానిని పంచుకొనియెను.





మేమిద్దరమూ మేక పిల్లలము
కొమ్ములు చిన్నవి వచ్చెను చూడుము
మేమిద్దరమూ అన్నదమ్ములము
అన్యోన్యంగా ఆడుతువుందుము.



అనువాదం: రాచమల్లు రామచంద్రారెడ్డి

రెండవ ముద్రణ

А. Лаптев

РАЗ, ДВА, ТРИ

на языке телугу

"ప్రగతి" ప్రచురణాలయం

మాస్కో

Л $\frac{70801\text{-}105}{014(01)\text{-}81}$ 744-81 4803010102

సోవియట్ యూనియన్‌లో ముద్రింపబడింది